# లీలావతి లీలలు

## రాజేంద్ర

లక్ష్మీకాంతం ఒక్కొక్కరి ఆన్సరు పేపరు యిచ్చేస్తూ, తక్కువ మార్కులు తెచ్చుకొన్నవారిని మందలిస్తున్నాడు.

"మిస్టర్ సుబ్బారావ్! నీకు పొగరెక్కినట్లుంది. ఇదివరకు క్లాసులో ఫస్టొచ్చేవాడివి. ఈసారి జస్టుపాస్ మార్కులు! ఈసారి ఎక్కువ మార్కులు రాకపోతే, ఫెయిల్ మార్కులు వేసేస్తాను. నిన్న సాయంకాలం మీ నాన్నగారితో కూడా చెప్పాను ఇది" సుబ్బారావ్ పేపరు తీసుకొని తలవంచుకొని వెళ్ళి సీట్లో కూర్చున్నాడు.

"ఓరేయ్ గణపతీ! అచ్చు వినాయకుడివి రా నువ్వు! ఏభైకి పది మార్కులు కన్న ఎక్కువ రాలేదు నీకు! నీ మొఖానికి స్కాలర్ షిప్ కూడా! నేనే హెడ్మాసరయితే... స్కాలర్ షిప్ కాదు....నీదగ్గర....నీకు...బియ్యదలచి...నీలాంటి కుంకకు తగ్గువు చెప్పుతున్నందుకు...నీదగ్గర సబ్బు ...లు చేయిద్దును. ఇంతకూ నన్ను హెడ్మాష్టరు కానిస్తారనా...ఈ గాడిదవెధవలు! నా పని ఒకటే కుట్రలు! లెక్కలయ్యవార్లకు మతి సరిగావుండదట! ఎవడ్రా చెప్పింది అలా అని! మహానుభావుడు భమిడిపాటి కామేశ్వరరావుకూడా లెక్కలమాష్టరే! ఆమాట కొస్తే ఉమర్ ఖయ్యాంకూడా మా వంశానికి చెందినవాడే. ప్రపంచమంతా లెక్కల్లోనే వుంది. లెక్కలేకపోతే మీముఖం ప్రపంచం ఎట్లావుంటుందిరా! లెక్కలు వాళ్ళేకదా ఇంజనీర్లయ్యేది! అందరికన్నా ఇంజనీర్లు ముఖ్యమని... ప్రైమ్మినిష్టరంతటివాడు అన్నాడు. ఈ సోషల్ స్టడీస్ ...మా అవ్వ... నాలుగోతరగతి తప్పిన మా చచ్చిపోయిన అవ్వకు ఎక్కువ తెలుసు...అదోగొప్ప అని మీ హెడ్మాష్టర్ విర్రవీగుతున్నాడు... వింటాడేమో! విననీ లే! నాకేంభయమా!.. ఆఁ...సరేలేరా! ఓరేగణపతిగా..కొంచెం శ్రద్ధగా చదివి ఏడవరా! మీ అబ్బ నాకు చిన్నప్పటినీ హితుడు. అందుకని యిదంతా! సాయంకాలాలు...షికార్లు మాని ఇంటికొచ్చి ఏడువు, ఏదైనా చెప్పిస్తాను. ఇంక పోవరా..." అని పేపరందిచ్చి కూర్చున్నాడు లక్ష్మీకాంతం.

లక్ష్మీకాంతం ఎప్పుడూ పరుషంగా పాడుగా...తీవ్రంగా మాట్లాడుతాడు. క్లాసులో బూతులు మాట్లాడటం ఆయనకు అపరిమితమైన యిష్టం. ఎన్నన్నా ఆయనంటే పిల్లలకు మిక్కిలి యిష్టం...ఎందుకనో!

పిరియడ్ పూర్తయినట్లు బెల్ కొట్టా లక్ష్మీకాంతం ఇంటికి బయలుదేరాడు.

దారిలో ఇంకొటీచరు సుబ్రహ్మణ్యంకూడా వచ్చి ఏదో గొణిగాడు. ఆ గొణుగుడేమిటో సరీగా వినిపించక లక్ష్మీకాంతానికి చిరాకేసింది.

"ఏమిటో...ఏమిటో అవి ఏడ్చేదేదో సరిగా ఏడవరాదూ! ఏదైనాసరే స్పష్టంగా చెప్పాలి. 'ఓరేయ్ నిన్ను ఖూనీ చేస్తాను' అనే మాటయినాసరే నసక్కుండా దీటుగా చెప్పాలి" అన్నాడు ఘాటుగా!

సుబ్రహ్మణ్యం పెదవులు కదల్చలేకపోయాడు. కదల్చక తప్పదు. తనదగ్గర లెక్కలు ప్రైవేటుగా ట్యూషను చెప్పించుకొన్న సరస్వతికి లెక్కల్లో తక్కువ మార్కులొచ్చాయి. సాయంకాలం ఆ అమ్మాయి నాన్న...వూరి పంచాయితీబోర్డు మెంబరు...కొందలచుకొంటున్న ప్రెసిడెంటు (కొంతమంది అసభ్యంగా వచ్చేదంటు అని కూస్తారని ఒక సభికుడు...కొంపోయి తప్పిపోయిన పసిదంటు అనదలచుకొని వూరుకొన్నాడు) కనిపిస్తే...నిక్కచ్చిగా... నడిబజార్లో నిలదీసి అడిగేస్తాడు. 'ఏం కేశేశ్వరా...నా కూతురికి లెక్కల్లో మార్కులేనా వేయిస్తానంటివి. లేదా మార్కులొచ్చేట్లు సరీగా ట్యూషనైనా చెప్తానంటివి! నిన్ను నమ్మితే... నట్టేట్లో ముంచావు. నిన్ను బావిలో తోసేస్తే... ఏమయ్యా పాపం ... అంటే ... ఏంగతి! అసలే తనకీ వూళ్ళో పరువులేదు. ఎవరూ అప్పివ్వరు. ఇదివరకిచ్చినవాళ్ళు అడగనుకూడా అడగరు. ఇలాంటివి రెండు జరిగితే... వాళ్ళంతా అడగటం ప్రారంభిస్తే...ఏం దారి?

"లెక్కల్లో...సరస్వతి.. కి.. తక్కువ మార్కులు..." మళ్ళీ గొణిగాడు.

"నీ పేరు సరస్వతా! నీ రెండు కయ్యా ఆ గొడవ! నేను హెడ్మాష్టరు పదవికి పనికిరానని పి. ఏ గారితో అన్న నీకేనా... నా మార్కులు కావలసి వచ్చాయి" అన్నాడు కటువుగా లక్ష్మీకాంతం!

కిక్కురుమనలేదు సుబ్బర్ మణ్యం! కుక్కిన పేనుకు మల్లే....తల వంచుకొన్నాడు. క్రింద భూమి తడిగా చీకటిగా అవుపించింది!

"కానీ వదిలేస్తే ఎలా? సరస్వతి నాన్నకు మీసాలున్నాయే! కోరమీసాలు! పెద్ద కళ్ళు...చిన్న తల. ఒక్క ఉరుము ఉరిమి చూస్తే...తన గుండెకాయ ఎడ్రెస్ చిక్కుతుందా? ఇంకొంచెం ధైర్యం చేయాలి."

"ఎవరో గిట్టనివాళ్ళు అనివుంటారు. తమరు దయచూపాలి. పిల్లలుగలవాణ్ణి ప్రైవేటు లేకపోతే... నేనూ పెళ్ళాం పిల్లలూ... గంగలో పడిచస్తాం. సరస్వతి ఫెయిలయితే నా పేరు ఫెయిలయినట్టే...తమరు...పెద్దవారు...దయార్ద్రహృదయులు......బీదా బిక్కా అంటే జాలి పడేవుండే..."

"ఆపు పేపర్లిచ్చేశాను! ఇంక నేనేం చేయలేను. అసలు... అసలే సెకండరీ గ్రేడువి...అంగులోనూ 'భూగోళం...' పూర్వకాలపు భూగోళంవాడివి...నిన్ను లెక్కలెవరయ్యా చెప్పమంది. కావలిస్తే... ఆ అమ్మాయికి...ఉచితంగా చెప్తాను. యాన్యువల్లో మార్కులు తెచ్చుకొని ప్యాసవుతుంది...వస్తామరి...నిలువు.." అని ముందుకు జోరుగా సాగిపోయాడు లక్ష్మీకాంతం!

"ఏం పశువు! మృగంలాగ మాట్లాడుతాడు. మనుష్యుల్ని...కోడి...ఆవును చూసినట్లు చూస్తాడు. అవైనా ప్రేమగానే చూస్తాయేమో! ఈ చూపుల్ని ఏమనాలో! ఇంక రాత్రికి కల్లోకొస్తాయి. మహాప్రిన్సిపల్ని కలవాణ్ణి అనుకొంటున్నాడు. వీడి కూతురికి అన్ని మార్కు లెట్లా వచ్చాయో! నేనే గాని...ముప్పై సంతకాలు...ఒక్క నీలకంఠం దగ్గర తీయించి...డైరెక్టరునుంచి మినిష్టరు...కలెక్టరు వరకు రాసి పరువు తీయకపోతినా...నా పేరు...సుబ్రహ్మణ్యం కాదు...హు...!" అని లక్ష్మీకాంతం వెళ్ళిపోయిన దారికేసి ఉరిమి చూసి...వెనక్కి మరలాడు సుబ్బర్ మణియం!

ఇంట్లో అడుగు పెట్టగానే... 'లెక్క

---

**బడుగు గొడుగు**

"ఎక్కే మీదగ్గర కొన్న గొడుగు ఉత్త చచ్చుబాపతు" అన్నాడొక పిడుగు, గొడుగుల షాపు ఆయనతో-

"ఏమండీ! ఏం అలా అంటున్నారు?" అన్నాడా గొడుగులతను.

"కాకపోతే ఏమిటయ్యా. వారం రోజుల క్రితం ఒక హోటల్లో పారేసుకున్నా, తిరిగి ఇవాళ వెళ్ళేదాకా ఎవరూ పట్టుకుపోనే లేదు," అన్నాడు పిడుగు.

---

ప్రాని మొద్దు' ముద్దుమాటలు నీలాల కళ్ల లీలావతి ఇంగ్లీషు పద్యాలు కంఠస్థం చేస్తున్న దృశ్యమూ, శ్రావ్యమూ. గమనించి కోపగ్రస్తుడై వణికిపోయాడు లక్ష్మీకాంతం.

"లీలీ...ఆ వెధవ ఇంగ్లీషు ఎవరు చదవమన్నారమ్మా నిన్ను. తల్లిభాష రాకుండా తల పొగరెక్కి వుంది. ఆ బానిసభాష రాకపోతే.. కొంప మునిగిపోతుందా? చాకలిపద్దు రాయడానికైనా లెక్క రాకపోతే ఉప్పు రాతికి పనికిరాకుండా పోతవు. ముందు ఆ పుస్తకం కిటికీలో పారేసి ఆ లెక్కలు వేసి చూపించు' అని గదిలోకి వెళ్ళిపోయాడు.

ఆయన గదిలోకి వెళ్ళగానే, అదే చిత్రంగా చూసి లీలావతి వినోదంగా, చిలిపిగా నవ్వేసి, 'ఇంగ్లీషు'లో పడింది.

ఆ సాయంకాలం గణపతి లక్ష్మీకాంతం మాష్టరు ఇంటిగడపలో దిగులుగా నిల్చుని భయంగా లోపలికి చూశాడు. నవ్వేకళ్ల లీలావతి కిటికీలోంచి గణపతిని వింతగా చూసింగి 'నిండుగా వున్న ముఖంలో విచారరేఖ లెందుకో?' అనుకొంది జాలి గుండెల లీల!

"సార్" అన్నాడు రెండుగా చీలిన స్వరంతో గణపతి.

ఆ స్వరం లీల హృదయతంత్రులమీద స్పందించి ఇలా పలికించింది:

"నాన్నగారు లేరు....ఉన్నారు"

కిటికీ కేసి బెదురుతూ గణపతి చూపులు మరల్చాడు. గులాబిరంగు వోణీ కిటికీనుంచి ఇవతలికి ఎగురుతూ రెపరెపలాడింది. పెన కళ్ల తళతళలు అతనిగుండెను గుబగుబలాడించాయి.

"ఉన్నారు. లోపలికొచ్చి కూర్చో" అని కిటికీనుంచి మాగుమెంది పలుకు చెలువ!


గణపతి లోపలికి అడుగు పెట్టనే లేదు. గణపతి గుండె ఆజ్ఞ యివ్వలేదు.

"రావోయ్ అఖండప్రజ్ఞాశాలీ: అపర అసురగణపతీ' అని లక్ష్మీకాంతంగారొచ్చి పిలిచేవరకు గణపతి సిగ్గుతో అక్కడే నిల్చునివున్నాడు.

లోపలికి వెళ్లి గదిలో చాపమీద ఆయన చెప్పినట్లు కూర్చున్నాడు. ఆగదిలో వెలుతురు తక్కువ. కూర్చున్న కొంతసేపటికి ప్రక్కగా కళ్లు మెరవడం కనిపించింది! సిగ్గుతో అతనికళ్లు చెమ్మగిల్లాయి! ఎక్కువ సిగ్గుపడినప్పుడూ, భయపడినప్పుడూ, దిగులు పడినప్పుడూ, ఎక్కువ నవ్వినప్పుడూ... ఎవరైనా ఎన్నో ఏళ్లకొకసారి ఆప్యాయంగా పలకరించినప్పుడు అతనికళ్లు ఆర్ద్రము లవుతాయి– ఎదురుగా గోడవార పడకకుర్చీలో లక్ష్మీకాంతం కూర్చున్నాడు.

"ఈ ముప్పై ఒకట్లో లెక్క వేయండి. తప్పు వేశారంటే ఒకరిచెవు లొకరు పట్టుకొని నూరు గుంజీలు తీయాలి" అన్నాడాయన.

లీలావతి రఫ్‌నోట్ బుక్ తీసి లెక్క వేయసాగింది. తండ్రి అన్నమాట ఆపిలలో కదలిక లేదు. గణపతికి మాత్రం తను



అనుకోకుండా అతిథులు
వచ్చినప్పుడు...





వారికి సాటిలేని సత్కారం

మిచ్చెల్స్
**కిసాన్** పానీయాలు*

ఆరంజి స్క్వాష్ - లెమన్ స్క్వాష్ - లెమన్ బార్లీ.
ఆరంజి బార్లీ - మామిడి స్క్వాష్ - గ్రేప్ ఫ్రూట్
స్క్వాష్ - లైంజూస్ కార్డియల్ మొదలైనవి.




మధురమైన ఈ పండ్ల పానీయం వారి కెంత బాగుంటుందో మరే తెలుసుకోవచ్చును. మంచి పండ్ల రసాలతో చేయబడిన ఈ పానీయాలను సంవత్సరం పొడుగూన సేవింపవచ్చును. ఇవి మీ కుటుంబానికికూడ తగినవి. ప్రతి ఆదివారం తప్పకుండ తీసుకోండి. ఎల్లప్పుడు ఒక సీసా ఇంట్లో ఉంచుకొనండి.

*ఫలములు, కాయల ఉత్పత్తులకు భారత ప్రభుత్వంచే జరుపబడిన అఖిలభారత ద్వితీయ పోటీ ప్రదర్శనంలో కిసాన్ తయారుచేసిన పానీయములకు ఒకటవ రెండవ బహుమతులు ఇవ్వబడినవి.

కిసాన్ ప్రాడక్ట్సు ప్రైవేట్ లిమిటెడ్. బెంగుళూరు


# లీలావతీ లీలలు

లీల చెవులు పట్టుకోవడం. లీల తన చెవులు సున్నితంగా పట్టుకోవడం... దృశ్యం తలచుకొంటే, ఎంతో ఆనందం కలిగింది. అతనికి చక్కిలిగింతలు పెట్టినట్లయింది.

"వొరే గాడిదా, కుక్కా, ఫూల్ గిల్ ...లెక్క వెయ్యమంటే చిన్నగా నవ్వుకొంటున్నావేమిరా...దద్దమ్మ...పెద్దమ్మ ...లెక్కలాని మొద్దుచక్రమా... ఛీ... కాని" అనే మాష్టరుగారి వడగళ్ళ వర్షంతో ...ఈ లోకంలోకి వూడిపడి, లెక్క గురించి ఆలోచిస్తూ, వర్క్ చేయసాగాడు.

లెక్క కరెక్ట్‌గా వేశాడు.

లీలావతి తప్పు వేసింది.

లక్ష్మీకాంతం రెంటినీ చూసి విసుక్కున్నాడు. ఇద్దర్నీ తిట్టాడు.

"అంకెలు సరిగా వేసి ఏడ్వరాదుట్రా. ఈ అక్షరాలు కోడి బరికినట్లు బరికావేమిరా? ఏం దయ్యాం. అసలీ లెక్కెటో కూడా నీకు బోధపడినట్లు లేదే! నిన్ను చదివించేకన్న ఏ కుక్కపిల్లకో, పిల్లితల్లికో చెప్పి తర్ఫీదు చేస్తే, సినిమా యాక్టర్లయి పోయి కూర్చుంటాయి...హూఁ..." అని నిట్టూర్చాడాయన.

"నాకు తెలీదుపో. నాకు లెక్కలొద్దుపో" అని పుస్తకాలు గణపతిమీద పారేసి లేచి వెళ్ళిపోయింది లీల.

"నువ్వు...లెక్కలు బాగా నేర్చుకో నాయనా! మీరు వృద్ధికి రావాలనే కదా నా తాపత్రయం. నాకు నోటిదురుసని అంటారు. నేనింత అరచి గీపెట్టడం ఎవరికోసమని! మీ కోసమేకదా. మా పాప లీలకేం తెలీదు. కానీ నెమ్మది మనిషి. చురుకయిందిలే! నువ్వు శ్రద్ధగా రోజూ వచ్చి లెక్కలు వర్కు చేసి, నాదగ్గర చూపుతూ వుండు. వృద్ధికొస్తావు" అని ఆప్యాయంగా చెప్పాడు.

గణపతికి అపరిమితమైన ఆనందం కలిగింది...అతనితో ఎవరైనా అంత ఆప్యాయంగా మాట్లాడి, ఏళ్ళు గడిచాయి.

"అలాగే సార్" అన్నాడు గాద్గదికమై. పూడుకుపోయిన కంఠంతో. అతని కళ్లు నీళ్లు నిండి చెలువుల్లా వున్నాయి.

ఆయనే నెమ్మదిగా లేచి వెళ్ళిపోయాడు. గణపతి పుస్తకాలు పుచ్చుకొని బయలుదేరాడు. వరండాలో లీలావతి నిల్చుని, కుక్కను ఆడిస్తోంది.

"గాడిదా...కుక్కా...మొద్దూ" అని కుక్కనుబాది కిలాగుమని నవ్వింది గణపతిని చూసి. ఈసారి గణపతి సిగ్గుపడలేదు. తనూ నవ్వేశాడు. కళ్ళనుండి నీళ్ళు ధారగా కారింది.

"చీ...ఏడుపెందుకూ! రేపూ వస్తావు కదూ" అంది లీల కంఠంలోంచి అమృతం వొలికిస్తూ.

"వస్తాను..." అని గొణుక్కుంటూ... గణపతి తొందరగా...ముందుకు ... ఎక్కడికో తనకే తెలియనిచోటుకు నడిచాడు.

ఆ వేళప్పుడు రూముకువెళ్తే అంతా గలాటాగా ఉంటుంది. గదిచుట్టూ పిల్లలుఅరుస్తూ ఆడుకొంటూవుంటారు. చదువుకో బుద్ధిపదు. అందుకని అలావెళ్ళి స్కూలు కాంపౌండులో చెట్టుక్రింద అరుగుమీద కూర్చున్నాడు. అతనికళ్ళముందు లీలావతిచిత్రం లీలగా గోచరిస్తూనే వుంది. లీల అతనికళ్ళలో ఆడుతోంది.

లీల బియ్యేవరకు చదువుకొంటుందేమో? కాదు...లేడీడాక్టరవుతుందేమో! తను ఏమీ కాడు. హైస్కూలుచదువే కష్టంతో సాగుతోంది. తను బాగా చదువుకొని పెద్ద ఆఫీసరు కావాలని నాన్నకోరిక. అందుకనే తనని ఇక్కడ హైస్కూల్లో చేర్పించి, బంధువులింట్లో భోజనం చేసి, గదికివెళ్ళి చదువుకొనే ఏర్పాటు చేశాడు. అప్పట్నుంచీ నాన్నపడుతున్న కష్టాలు యిన్నీ అన్నీ కావు. వర్షాలు సరిగాకురవక, పంటలు పండక, అనుకొన్నవిధంగా ఇక్కడికి బియ్యమూ అదీ పంపడం లేదు. తనకు స్కూలుఫీజు కట్టడం ప్రతినెలా ఎంతో కష్టం అవుతోంది. పోయినసారే ఇక ఈసారితో చదువు ఆఖరనుకొన్నాడు. మళ్ళీ పట్టుబట్టి నాన్న ఈసారీ పంపించాడు. ఏమవుతుందో...ఎలా సాగుతుందో? తను లెక్కల్లో మొద్దు కాదు. ఈవిచారంతో చదువుకోడానికి ప్రశాంతత లభించని కారణాన లెక్కల్లో ఫస్టుమార్కులు రాలేదు.

బాగా రాత్రయిన తర్వాత లేచి, గణపతి బయలుదేరాడు.

* * *

మరునటి టెస్టులో గణపతి లెక్కల్లో నూటికి నూరు మార్కులు తెచ్చుకొన్నాడు. లక్ష్మీకాంతం ఆనందంతో...'భేష్' అని గణపతిభుజం చరిచాడు. అదే క్లాసులోని లీలావతి ఒక్క లెక్కకూడా 'రైటుగా' వేయక.. 'సున్న' మార్కులు మాత్రమే తెచ్చుకొంది. తనే ఫెయిలయినట్లు అవమానంతో బాధపడ్డాడు లెక్కల మాస్టరు.

ఆ సాయంకాలం గణపతిని దగ్గరగాపిలిచి భుజంమీద ఆప్యాయంగా చేయివుంచి,

"సాయంకాలం ఇంటికి వచ్చిపో" అన్నాడు లక్ష్మీకాంతం మాస్టరు.

గణపతి ఆ సాయంకాలం వరుడులాగా లెక్కలమాస్టరు ఇంట్లో ప్రవేశించి

"లీలావతీ" అని పిలిచాడు!!?

"గణపతివచ్చాడమ్మా నాన్నా" అంటూనే లీలావతి వచ్చింది.

"రా రూంలో కూర్చో. నాన్నగా




107




# ★ లీలావతీ లీలలు ★

రొస్తాయి" అని గదిలోకి దారితీసింది.

గణపతికూడా వెళ్ళి చాపమీద కూర్చున్నాడు. లక్ష్మీకాంతం ఐదునిముషాల్లో వచ్చాడు. లీలావతి కిటికీగుండా ప్రపంచం చూస్తోంది!

"లెక్కలమొద్దూ నువ్వా కూర్చో చెప్తాను" అని ఆయన కుర్చీలో కూర్చున్నాడు. లీలావతివచ్చి దక్కగా కూర్చుంది. "నువ్వు లీలావతికి లెక్కలు చెప్పు. నీకు సోషల్ స్టడీస్‌లో మార్కులు తక్కువొచ్చాయట. లీలావతి సైన్సులో సోషల్ స్టడీస్‌లో ఫస్టొచ్చింది. అంచేత నువ్వు ఆ రెండూ లీలావతిదగ్గర చెప్పించుకోవాలి. రోజూ వస్తూవుండు, మొన్న మీ నాన్న 'ఎవరో వస్తుంటే మణుగు బెల్లం పంపించారు. అరగొండ బెల్లం! ఫస్టుగా వుందిలే' "ఊఁ కానీయండి... గణపతీ... నువ్వు లీలా లెక్కలు వేస్తూవుండండి. క్లాసులో హోమ్‌వర్కు కిచ్చిన లెక్కలు చూడండి. నేను బజారుకెళ్ళొస్తాను" అని ఆయన లేచివెళ్ళిపోయాడు.

గణపతికేం చేయాలో తోచలేదు. కొన్ని నిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి. గణపతి కళ్ళెత్తి లీలావతిని చూశాడు. అప్పుడే రెండు మెరిసే కళ్ళు ఇటు తిరిగి వున్నాయి.

"నాకు లెక్కలు చెప్తావా?" అని నవ్వింది లీలావతి.

గణపతి తలవంచుకున్నాడు.

"అయితే నాన్నగారొచ్చేలోగా ఒక లెక్క వేసిపెట్టు" అని నోటు బుక్కూ, టెక్స్టు బుక్కూ తీసి ముందు వుంచింది. గణపతి అందులో ఒక లెక్క వేసి, ఆన్సరు చూశాడు.

"సరిగా వుందీ" అన్నాడు.

"ఇలా యివ్వు. చూసివేసి పెట్టేస్తాను" అని నోటుబుక్ లాక్కుని, టకటకమని కాపీ చేసింది.

"మరినీకు లెక్కలెలావస్తాయి"అన్నాడు ఆశ్చర్యంతో గణపతి.

"రాకపోతే పోతుంది. పోనీలే!" అంది లీలావతి:

గణపతి వింతగా చూశాడు.

"నీకు చుక్కలాటవచ్చా" అంది.

"ఓ" అన్నాడు జంకుతూనే గణపతి.

... అలా కొన్నాళ్ళు గడిచాయి. లీలావతికి లెక్కలు రాలేదు.

లీలావతి స్కూలుఫైనల్ ఫెయిలయి ఇంట్లోకూర్చుంది.

అప్పుడేసి గణపతిని కాలేజీలో చేర్పించాడు గణపతి నాన్న.

* * *

మధ్యలో లక్ష్మీకాంతం పంతులుగారింటికి కాలేజీ విద్యార్థి గణపతి ఎన్నిసార్లు వచ్చి, లీల దరహాసాన్ని తిలకించాడనే ప్రశ్నకు సరియైన జవాబు గణపతికి తెలియదు. నాలుగేళ్ళ తర్వాత బి. ఎస్. సి పరీక్ష రాసి ఊరికొచ్చినప్పుడు.....లీలను చూసిన రోజును మాత్రం గణపతి జీవితంలో మరచి పోలేడు.

ఆరోజు లీల సుందరమైన ముఖం మీద 'విరిసిన' చిరునవ్వు అతనికి వెన్నెలబాటగా కనిపించింది. అది జీవిత రస్తా అనుకొన్నాడు. ఆవెలిగే ముఖంలో...ఆ 'జిగేలు' మనే కళ్ళలో తన భవిష్యత్తును చూసుకొన్నాడు.

అప్పుడు లక్ష్మీకాంతం గారు ఇంట్లో లేరు. లీలావతి కిటికీలో...భవిష్యత్తు కేసి చూస్తోంది ఎదురుగా గణపతిని చూసి...జవాబు దొరికినప్పుడు పొందే ఆనందం పొందింది. లేచి గబగబా వరండాలోకి వచ్చి నిల్చుంది.

"బావున్నావా లీలా?" అన్నాడు గణపతి. "ఏం ఎలా వున్నావు?" అంది లీలావతి. అని...వరండాలో ఒక ప్రక్కగా వెళ్ళి గోడకు ఆనుకొని నిల్చుంది.

గణపతి దగ్గరగా వెళ్ళి స్తంభానికి ప్రక్కగానిల్చుని రెప్పవాల్చకుండా లీలావతిముఖంలోకి చూస్తూ పరవశం చెందాడు.

"నాన్న లేరా..." అన్నాడు...

"లేరు...పరీక్షలు బాగా వ్రాశావా?" అంది లీల.

"రాశాను. ఇంకేం చేయాలనేదే సమస్య!" అన్నాడు దిగులుగా గణపతి.

(39-వ పేజీ చూడండి)

## దశమ రసం

ఒక వ్యాపారస్థుడితో కవి ఒకాయన పోతనను గురించి యిలా అన్నాడు:

"చూశారూ! ఆయన కలంలో నవరసాలూ ఉన్నాయి!"

"ఏం లాభమండీ. మా కంపెనీ సిరా లేక పోయింతర్వాత" అన్నాడు తలూపిన ఆ వ్యాపారస్థుడు.

# లీలావతి లీలలు

[28-వ [illegible] తరువాయి]

"సమస్యేముందీ...హాయిగా పెళ్ళి చేసుకొని...ఉద్యోగం చూసుకొంటే...నీ పని హాయిగా ఉంటుంది" అని ప్రశ్నార్థ చిహ్నాలు ముఖమంతా మొలిపించుకొని గణపతి ముఖంలోకి 'చిక్కు చూపు' చూసింది.

గణపతి కదలిపోయాడు. అప్పటి లీల నిల్చున్న తీరు...ముఖము పెట్టిన విధము అతని మనసును వశీకరించాయి.

'ఈ లీల నాదేమో, నేను లీల వాణ్ణేమో!' అనిపించింది. లీల తనమనసుకు దగ్గరగా కనిపించింది. లీల తనలో ఐక్యమయినట్లు, తను లీలలో కలిసిపోయినట్లు అనుభూతి కలిగింది. విడిపోటం దుస్తరమని తోచింది. గణపతి మౌనం...లీలముఖంలో మళ్ళీ చింత నవ్వును మెరిపింపజేసింది. ఆనవ్వు మనోహరంగావుంది. ముందుకుపడిన జడ...గణపతి హృదయాన్ని కట్టి లాక్కుంటోంది!

"లీలా"...అన్నాడు ప్రేమ పుట్టిపడే కంఠంతో గణపతి.

"గణపతీ..." అని వూరుకొంది లీలావతి. ఈ రెండు మాటల్లోనే ఇద్దరి మూగభావాలు ...ఒకరినొకరికి అనువదించాయి.

ఆ సెలవుల్లో లీలను నాలుగయిదు సార్లు చూశాడు గణపతి. మళ్లీ మాట్లాడుకోలేదు. చాలసేపు ఇద్దరూ దగ్గరగా నిల్చునేవారు. అంతే లీలకు పెళ్లి చేసేయాలనీ...అంతవరకు తనకు మనశ్శాంతి లభించదనీ...లక్ష్మీకాంతం చాలసార్లు ఎంతో ఆ వేదనతో గణపతికి చెప్పారు.

*　　*　　*

ఒకరోజు పల్లెలో పొలానికివెళ్ళి తిరిగొస్తుంటే, పోష్టుమేన్ గణపతికి ఒకఉత్తరం యిచ్చాడు. ఆ కవరుమీది చిరునామా ముత్యాలతో కూర్చబడివుంది! అతనికళ్లు జిగేల్మని మెరిశాయి. కవరువిప్పి ఉత్తరం తీశాడు. అతని ప్రేళ్ళు వొణకాయి. ఆ ఉత్తరం లీల రాసింది!

*　　*　　*

"అమ్మోయ్ నా తల్లి ఎంతపని చేసిందీ... పిన్నిగారి వూరుకని వెళ్ళి కొంపముంచిందే" అని బావురుమంది లీలావతి అమ్మ.

"అయ్యో...బంగారంలాంటి... లెక్కల్లో అఖండుడయిన అబ్బాయి పాడయిపోయాడే! దీనికి లెక్కలురావు. శుద్ధమొద్దు సన్నాసి! పాపం గణపతి గతేంకానూ...ఎంత ఘోరం జరిగిపోయిందీ..." అని ఆశ్చర్యంతో కూలబడ్డారు, లెక్కల మేష్టారు లక్ష్మీకాంతం గారు. ★